# ఎరక్కపోయి వచ్చానూ..

"అసలు తెలీక అడుగుతున్నాను. ఈ రోమక మహాముని సంగతేమిటి స్వామీ ఆయన సమాధిలోనించి ఎప్పుడు బయటకు వస్తారు?" అని అడిగాడు చిన్నముని, శుక మహర్షితో నిజంగానే ఆయన తంతేమిటో అర్థంకాక.

శుకమహర్షి సౌమ్యంగా అన్నాడు. "ఆయన శరీరం నిండా వెంట్రుకలే కనుక రోమకుడని పేరు వచ్చింది. రోమకుడు మహాతపస్వి. ఆయన ఎప్పుడూ సమాధిలోనే ఉంటాడు."

అది విన్న నల్లకోతి సన్నగా నవ్వి "అంటే ఆయనలా సమాధిలో ఇరుక్కుపో యాడన్నమాట" అన్నది.

శౌనకుడు నల్లకోతిని కోపంగా చూసి "అలా అవకతవక మాటలు మాట్లాడ కు. అసలే నీవి చిన్న కళ్ళు. అవి కూడా పోయాయంటే కుప్పిగంతులు వేయటం కష్టమ వుతుంది" అన్నాడు.

అప్పుడే వచ్చి అక్కడ ఆశీనుడయిన సూతుడు చిన్నగా నవ్వి "ఆ కోతికబుర్ల కేంకానీ, ఈరోజు మీకు చెప్పే కథలోని విషయం చాలా క్లిష్టమైనది"

"అంటే మాకర్థం కాదా?" అడిగింది బవిరిగేదె కాలితో బుర్ర గోక్కుందామంటే అందనందున, తలను పక్కనే ఉన్న చెట్టుకేసి రాస్తూ.

"క్లిష్టమంటే.. చెట్టు నీడన కూర్చుని ఈ కథ వింటున్న మీకు కాదు. అమెరికా లో వుంటూ ఆ కష్టాల్ని అనుభవిస్తున్న ఎన్నారైలకి. వినండి. ఈ కథ వింటే మీకే అర్థమ వుతుంది" అని శౌనకాది మునులకు ఎన్నారై కథలలో అయిదో కథ చెప్పటానికి గొంతు సర్దుకున్నాడు సూతుడు.

అక్కడ వున్న ఋషులూ, సర్వ జంతుజాలమూ కథ వినటానికి సిద్ధంగా

కూర్చున్నారు.

రాజారావు ఆఫీసునించీ, తన అపార్టుమెంటుకి వచ్చేసరికి సాయంత్రం అరు గంటలయింది. బ్రీఫ్‌కేస్‌ని పక్కనే పడేసి నీరసంగా సోఫాలో కూలబడ్డాడు.

అతని పక్కనే పదకొండేళ్ళ కూతురు సంధ్య కార్పెట్ మీద కూర్చుని హోం వర్కు చేసుకుంటున్నది.

ఎనిమిదేళ్ళ కొడుకు మాధవ్ టీవీలో కార్టూన్లు చూస్తున్నాడు.

పార్వతి కాఫీ తీసుకు వచ్చి అతనికిఇచ్చి "ఎలా వుంది ఇవాళ ఆఫీసుపని" అని అడిగింది.

"మామూలే. పొద్దుటినించీ ఇప్పటిదాకా బాగా తోమి కానీ వదిలి పెట్టలేదు"

పార్వతి అందంగా నవ్వింది "అవును మరి. రోజుకి ఎనిమిది గంటలు పనిచేయ మనే కదా వాళ్ళు మీకు జీతం ఇస్తున్నది. డబ్బులు తీసుకుంటున్నప్పుడు పని చేయ వద్దూ మరి!"

రాజారావు సీరియస్‌గా అన్నాడు "ఇండియాలో పిడబ్ల్యుడీలో ఏనాడయినా ఇన్ని గంటలు పని చేశానా?"

"అది నాకు తెలీదు. ఇక్కడ మాత్రం పని చేస్తేనే జీతం ఇచ్చేది. నేను పొద్దున్నే ఆరుగంటలకి హాస్పిటల్‌లో పని చేయటానికి వెళ్ళటం లేదూ. నాకూఅక్కడ వున్న ఎని మిదీ గంటలూ ఊపిరాడదు మరి.." పార్వతి అక్కడే వున్నహార్ట్ హాస్పిటల్లో ఎలక్ట్రో కార్డియాలజీ మానిటర్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్నది.

"నాన్నా! ఇవాళ స్కూల్లో పరీక్ష పేపర్లు ఇచ్చారు. ఎ ప్లస్ వచ్చింది నాకు" అన్నది ఏడో తరగతి చదువుతున్న సంధ్య.

"వెరీగుడ్.. కీపిటప్" అన్నాడు రాజారావు.

"దానికి ఎప్పుడూ మంచి మార్కులే వస్తున్నాయి. కనీసం ఒక స్టడీ టేబులూ, కుర్చీ కొనరాదూ. మరీ కార్పెట్ మీద కూర్చుని చదువుకుంటున్నది" అంది పార్వతి.

"ఎలాగూ త్వరలో ఇండియాకి తిరిగి వెళ్ళిపోతున్నాం కదూ పార్వతీ. మళ్ళీ ఆ ఖర్చుఎందుకు" అన్నాడు రాజారావ్, అమెరికాలో పబ్లిష్ అయే ఆ ఇండియన్ వార పత్రిక చదువుతూ.

"ఈ మాట ఏడేళ్ళ క్రితం అమెరికా వచ్చినప్పటినించీ అంటున్నారు. ఇంతవర కూ మనం తిరిగివెడుతున్నామో లేదో తెలీదు. ఎప్పుడు వెడుతున్నామో అసలే తెలీదు. పిల్లలకు మాత్రం వయసులో తీరవలసిన కోర్కెలు తీరటం లేదు" అన్నది పార్వతి.

రాజారావ్ మాత్రం – ఈ సొద రోజూ వుండేదేలే అన్నట్టు పార్వతిని చూసి,

తన పత్రికా పఠనం కొనసాగించాడు.

సంధ్య ఒకసారి తల ఎత్తి రాజారావ్‌నీ పార్వతినీ చూసి మళ్ళీ తల దించుకుని హోంవర్క్ చేసుకుంటున్నది.

టీవీలో కార్టూన్లు అయిపోవటంతో, మాధవ్ టీవీ ఆపేసి రాజారావ్ దగ్గరకు వచ్చి అతని ఒళ్ళో కూర్చున్నాడు. రాజారావ్ మాధవ్ మీద రెండుచేతులూ వేసి అతన్ని దగ్గరకు తీసుకున్నాడు.

"డాడీ! ఈసారి నా బర్త్‌డేకి నింటెండో గేమ్ కొనిపెట్టవా?" అని అడిగాడు.

"చూద్దాం.." అన్నాడు రాజారావ్ సాలోచనగా.

"పోయినసారి నా బర్త్‌డేకి నువ్వేం చెప్పావు. ఈసారి కొనిస్తానని చెప్పలేదూ ప్లీజ్ డాడీ" అన్నాడు మాధవ్.

రాజారావ్ మాధవ్‌ని బుగ్గమీద ముద్దుపెట్టుకుని అన్నాడు. "అవును అన్నాను రా నాన్నా. మనం ఇంకో సంవత్సరంలో ఇండియాకి వెళ్ళిపోతున్నాం కదా. అదక్కడ పనికిరాదు. ఎందుకు చెప్పు ఇప్పుడు కొనటం. సంతోష్ వాళ్ళింట్లో ఆడుకుంటున్నావు కదా"

"ఎప్పుడో నెలకొకసారి అక్కడ ఆడుకునేది. డాడీ కొనిపెట్టవూ! ప్లీజ్" అంటున్నాడు మాధవ్.

"రండి! అన్నాలు తిందాం" అంటూ వచ్చిన పార్వతి అంతా విన్నది కానీ, ఆ విషయం గురించి ఏమీ అనలేదు.

"పద! అన్నం తిందాం.." అంటూ లేచాడు రాజారావ్ మాట తప్పించటానికి అదో అవకాశంగా తీసుకుంటూ.

రాజారావ్ భార్యా పిల్లలతో అమెరికా వచ్చి ఏడేళ్ళు దాటింది. అతను అమెరికా వచ్చే ముందు వేసుకున్న ప్లాన్ నాలుగేళ్ళు అమెరికాలో వుండి కాస్తోకూస్తో డబ్బు సంపాదించుకుని ఇండియాకి తిరిగి వచ్చేయాలని. ఆ ఒప్పందంమీదే పార్వతి, పిల్లలతో భారతదేశం వదిలిపెట్టి రావటానికి అంగీకరించింది.

రాజారావ్ మొదటి రెండేళ్ళూ ఉద్యోగంలో సెటిలవటానికి చాల కష్టపడ్డాడు. తనకి ఇష్టమైన ఉద్యోగంలో సెటిలవటానికి ఇంకో సంవత్సరం పట్టింది. ఆ ఉద్యోగంలో రెండేళ్ళు పనిచేశాక కంపెనీ నష్టాల్లో వుందని, ఉద్యోగంలో నించి తీసేసిన మూడొందల మందిలో రాజారావ్ కూడా వున్నాడు. దాచుకున్న సేవింగ్స్ ఖర్చు పెట్టుకుని మళ్ళీ ఇంకో ఉద్యోగంలో చేరేటప్పటికి ఇంకో ఆరునెలలు గడిచాయి.

అప్పుడే అడిగింది పార్వతి "మనం అమెరికా వచ్చి అయిదేళ్ళు దాటింది. మనం

అనుకున్న ప్రకారం వెనక్కి పోవటానికి ప్లాన్ చేయద్దూ"

"ఇంకో రెండేళ్ళు ఆగుదాం పార్వతీ! మనం ఆదా చేసిన డబ్బులు ఉద్యోగం సరిగ్గా లేక ఖర్చయి పోయాయి. ఇప్పుడే కాస్త మంచి పొజిషన్‌కి వస్తున్నాను. కొన్నాళ్ళు ఆగుదాం. బిలీవ్‌మి" అన్నాడు రాజారావ్ ఆమెను దగ్గరకు తీసుకుని.

పార్వతి తన అభిప్రాయం చెబుతుందేకానీ వాదనలోకి దిగదు. అందుకే మాట్లాడకుండా ఊరుకున్నది.

రాజారావ్ ఇంట్లోకి కావలసిన సామాను కూడా ఎక్కువగా కొనలేదు. ఏది కొనాలన్నా రూపాయలలో లెక్కలు వేసి "టెంపరరీగా వుండేవాళ్ళమేగా, అంత ఖర్చు ఎందుకులే" అనేవాడు. పార్వతికి మాత్రం ఎప్పుడూ మనసులో తొలిచి వేస్తుంటుంది పిల్లలు వాళ్ళవయసుకి తగ్గవేమీ అనుభవించకుండా పెరుగుతున్నారే అని. చిన్నప్పుడు ఆర్థిక కారణాల వల్ల తను అనుభవించలేనివెన్నో మనసులో కలుక్కుమంటుంటే ఆమెకు అనిపిస్తూ వుంటుంది కొనే తాహతున్నా ఏమీ కొనలేక పోతున్నామే అని.

ఆ రోజు భోజనాల దగ్గర రాజారావ్ మళ్ళీ ఒకసారి తనమనసులోని విషయం చెప్పాడు "మనం ఈ దేశం వచ్చింది కొన్నాళ్ళు వుండి వెనక్కి వెళ్ళిపోవటానికి. ఒక డాలర్ విలువ ఇప్పుడు నలభై ఎనిమిది రూపాయల పైన వుంది. కాస్తో కూస్తో వెనకేసుకుని ఇండియాకి వెళ్ళిపోదాం. అక్కడ నేను ఏదయినా బిజినెస్ ప్రారంభిస్తాను. మనందరం మన దేశంలో సుఖంగా వుండవచ్చు"

సంధ్య అన్నది "మనం ఇప్పుడు ఇండియా వెడితే నాకక్కడ చదవటం కష్టం నాన్నా. నాకు తెలుగుకానీ హిందీ కానీ రాయటం చదవటం రాదు. అక్కడ పుస్తకాల మీద పుస్తకాలు చదవాలి. పేజీల కొద్దీ పరీక్షల్లో రాయాలి. ఇక్కడ అలా కాదు. ఇక్కడ ఆనర్స్ ప్రోగ్రాంలో వున్న నేను అక్కడ వెనకపడతానేమో. చదవలేనేమో"

నవ్వాడు రాజారావ్ "అక్కడ చదివి వచ్చి, నువ్విక్కడ ఎడ్జస్టయిపోలేదూ.. అలాగే ఇదీనూ..."

"అప్పుడు నేను కిండెర్‌గార్డెన్‌లో వున్నాను. ఇప్పుడు సెవెంత్ గ్రేడ్‌లో వున్నాను"

రాజారావ్ ఏమీ మాట్లాడలేదు.

మర్నాడు శనివారం కనుక రాజారావ్ భార్యాపిల్లలతో కలిసి సుబ్రమణ్యంగారింటికి భోజనానికి వెళ్ళాడు.

సూతుడు చెబుతున్న కథకు అడ్డువస్తూ అన్నాడు చిన్నముని "గురువుగారూ. మీరు చెబుతున్న కథ మంచిపట్టులో వుంది కానీ భోజనాలంటే గుర్తుకు వచ్చింది. ఇవాళ

పొద్దున నేను తరవాణీ అన్నం తిని రాలేదు. అందుకని కడుపులో కొంచెం నకనకలాడుతున్నట్టుగా తోస్తున్నది" అన్నాడు.

"ష్! అంత ఆకలిగా వుంటే, అవిగో ఆ కందమూలాలు తిను. అంతేకానీ చెబుతున్న కథకు అంతరాయం కలిగించకు" అని హెచ్చరించాడు శౌనకుడు.

"మీరు కథను కొనసాగించండి మునివర్యా!" అన్నాడు శుక మహర్షి తన చిలుక చెవులను ముందుకు చాచి.

సుబ్రమణ్యం అమెరికా వచ్చి పన్నెండేళ్ళు దాటింది. ఆయనా రాజారావూ ఇండియాలో ఒకే వూరి వాళ్ళు. అంతేకాక ఆయన రాజారావ్‌కి ఉద్యోగమిప్పించి, అవసరమైన సలహాలిచ్చి, అతను అక్కడ సెటిలవటానికి సహాయ పడ్డాడు. రాజారావ్‌కి అందుకే ఆయనంటే గౌరవం.

"ఇవాళ మన రామనాధాన్ని కూడా రమ్మన్నాను" అన్నాడు సుబ్రమణ్యం.

వాళ్ళమ్మాయి స్వాతితో కలిసి మేడ మీదికి వెళ్ళింది సంధ్య. ఇద్దరూ దాదాపు ఒకే వయసువాళ్ళు. వాళ్ళబ్బాయి సంతోష్‌తో కలిసి గేమ్‌రూంలో, నింటెండో ఆడటానికి వెళ్ళాడు మాధవ్.

పార్వతీ, రాజారావూ సుబ్రమణ్యంతో మాట్లాడుతుండగా వచ్చింది సుబ్రమణ్యం భార్య లక్ష్మి "రండి! రండి! ఇప్పటి దాకా ఫోన్‌లో వున్నాను" అంటూ.

"పార్వతీ! ఎలావున్నారు" అన్నది.

పార్వతి నవ్వి "మామూలే. బాగానేవున్నాం" అన్నది.

ఇంతలోనే అక్కడికి వచ్చారు రామనాధం భానుమతి. సుబ్రమణ్యానికి వాళ్ళు చిరకాల స్నేహితులు. రామనాధం అమెరికాలో పాతికేళ్ళుగా వుంటున్నాడు. అక్కడి స్కూల్ బోర్డులో మెంబరు కూడాను.

అందరికీ కోక్ తీసుకు వచ్చింది లక్ష్మి. "నీ ఉద్యోగం ఎలావుంది. నిన్ను బాగా చూస్తున్నారా" సుబ్రమణ్యం రాజారావ్‌ని అడిగాడు.

"నో ప్రాబ్లమ్. నేను బాగా పని చేస్తానని నేనంటే బాగా ఇష్టం మా మేనేజర్‌కి. ఈమధ్యనే నాకు జీతం కూడా ఎక్కువ చేశాడు" అన్నాడు.

"దటీజ్ గుడ్. ఇంకేం. సుబ్భరంగా ఇల్లు కొనుక్కొని ఒక ఇంటివాడివయిపో"

భానుమతి నవ్వింది "పార్వతి పక్కన వుండగానే ఒక ఇంటి వాడివయిపో అంటున్నారేమిటి." అన్నది.

"ఏం పక్కన నువ్వుండగా నేను ఒక ఇంటివాడినయిపోలా. అలాగే ఇదీనూ" అన్నాడు రామనాధం కూడా నవ్వుతూ.

"మీరొక్కరే కాదు ఒకింటి వాళ్ళమయింది. మనమిద్దరమూనూ. టెక్సాస్‌లో ఇల్లు కొంటే అది భార్యాభర్తల ఇద్దరి పేరుమీదా వుండాలని రూలు కదా" అన్నది భానుమతి నవ్వుతూ.

రామనాథం "నువ్వేమీ మాట్లాడటంలేదు. ఇల్లు కొనేస్తున్నారా?" అని అడిగాడు రాజారావ్‌ని.

"లేదు. మేము ఇండియాకి తిరిగి వెళ్ళిపోదామనుకుంటున్నాం. మహా అయితే ఇంకో సంవత్సరం వుంటామేమో.."

"అందరూ అలా అనేవాళ్ళేనండీ. ఇక్కడికి వచ్చాక ఎవరూ వెనక్కి వెళ్ళరు" అన్నాడు రామనాథం.

"కానీ మేము అలా కాదు. వెళ్ళిపోదామని ధృడ నిశ్చయంతో వచ్చాం. వెళ్ళిపోతాం"

"ఇక్కడికి వచ్చిన ప్రతివాళ్ళూ అనేమాట అదే. మిమ్మల్ని నిరుత్సాహపరచటం నా ఉద్దేశ్యం కాదు కానీ మీరు వచ్చి ఏడేళ్ళుదాటింది కదా! ఇక మీరు వెనక్కి వెళ్ళలేరని నాకు అనిపిస్తున్నది" అన్నాడు రామనాథం.

"పిల్లలు స్కూలుకి వెళ్ళటం మొదలుపెట్టాక చాల కష్టమయిపోతుంది. వెనక్కి వెళ్ళిన కొద్దిమందీ, పిల్లలకు ఐదారేళ్ళ వయసు రాకముందు వెళ్ళిన వాళ్ళే. మేమంతా అలా అనుకుని వచ్చిన వాళ్ళమే సుమా. మా ఆయనయితే మరీనూ. ఇప్పుడు వెళ్ళమన్నా వెళ్ళడు. అంతగా అలవాటు పడిపోయాడు" అన్నది భానుమతి.

"అలవాటు కాదు. నాకిక్కడ ఏమీ నచ్చలేదు" అన్నాడు రాజారావ్..

"మీకిక్కడ ఏం నచ్చలేదు?" అడిగాడు రామనాథం.

"జీవితంలో పోరాటం ఎక్కువ. అంతా డబ్బుతో ముడిపడి వుంటుంది"

"అవును మరి. కాపిటలిజమ్‌లో వున్న గుణమే అది. మీరు ఎంత ఎక్కువగా పని చేస్తే అంత రాణిస్తారు. మీవల్ల మీకంపెనీకి లాభాలు వస్తుంటే మీకు దానికిసరిపడా జీతం బోనస్, స్టాక్ ఆప్షన్లూ ఇస్తారు. అందుకే విదేశీయులమయినా మనలో సత్తా వుంటే ఇక్కడ పైకి రాగలుగుతున్నాం. అలాగే కంపెనీ నష్టాల్లో వుంటే వెంటనే ఉద్యోగం పోతుంది కూడాను" అన్నాడు రామనాథం.

"ఆయన ఉద్దేశం ఇక్కడ,అన్నిటికీ మెటీరియలిస్టిక్ వ్యూ వుంటుందని" అన్నది లక్ష్మి రాజారావుని సమర్థిస్తూ.

"ఇక్కడేం. ప్రతిచోటా అలాగేవుందీ రోజుల్లో. అదే లేకపోతే మన దేశంలో కోట్లల్లో ఆ లంచాలూ, లక్షల్లో ఆ కట్నాలూ ఎందుకంతగా పెరిగిపోయి సామాన్య జనాన్ని

[redacted] మాతృదేశం వదిలిపెట్టి అమెరికాకి పరు
[redacted]పాదన కాదూ! మెటీరియలిజమ్‌లో మన
[redacted]ఈ మోడరన్ ప్రపంచమంతా అలాగే వుం
[redacted]ర్చవు నాకు. ప్రపంచంలోకల్లా పెద్ద డెమో
[redacted] వీళ్ళు. మిలటరీ గవర్నమెంటు అయినా
[redacted]ండు విషయాలు చెప్పాలి. ఒకటి. ఇండి
[redacted]ప్యానిష్టు రష్యా వేపు మొగ్గు చూపింది.
[redacted]దని రష్యానే సపోర్టుచేసింది. ఆ రోజుల్లో
[redacted] పాకిస్థాన్ అమెరికాకి చాల సహాయప
[redacted]ర్థిస్తూ అమెరికాని నిరసించింది. ఇక్కడ
[redacted]కుండా ఎ, బి, సి, డి అనబడే ఈ నాలు
[redacted], ఎవర్ని నిరసిస్తున్నారు అని ఉద్రేకంతో
[redacted] మీకు ఆ రాజకీయాల అర్థం తెలుస్తుంది.
[redacted]డిగాడు సుబ్రమణ్యం.
[redacted]రన పరిస్థితులు నచ్చకపోతే ఎవరయినా
[redacted] వెళ్ళవద్దని ఆపటం లేదు.ఇక్కడ మనం
[redacted]లనే కోరికతోనే.దానికోసం ఏవోఎక్స్క్యూ
[redacted]ను మీగురించి అనటం లేదు. జనరల్‌గా
[redacted]ళ్ళలోనూ ఈ విషయంలో మనవాళ్ళు
[redacted]మైనా కానీయండి. ఇటు ఇక్కడ వుండలే
[redacted]. ఎంత తొందరగా ఈ విషయంలో
[redacted]కాలు అక్కడో కాలు వేసి నడవాలను
[redacted]న్నది ఒకే ఒక జీవితం. దాన్ని రెంటికీ
[redacted]దు"
[redacted]స్‌గా మారటంతో లక్ష్మి లేచి నుంచుని –
[redacted]జనం తయారు. ఇక లేవండి" అన్నది
[redacted]

"భోజనం తయారంటే మళ్ళీ గుర్తుకు వచ్చింది గూరూ గారూ. కడుపులో పేగులు నకనకమని కబురు పెడుతున్నాయి. మనం కూడా లేస్తే మంచిది" అన్నాడు చిన్నముని, లోపలికి పోయిన తన పొట్టను చూపిస్తూ.

అతని మాటలు పట్టించుకోకుండా అన్నాడు శౌనకుడు. "ఇదంతా చూస్తుంటే మన త్రిశంకు స్వర్గం గుర్తుకొస్తున్నది నాకు"

అప్పుడు సూతుడు ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చి "అవును. సుఖంగా వుండాలంటే, ఈ సమస్యకు రెండే రెండు ముగింపులు. ఒకటి భారతదేశానికి తిరిగి వెళ్ళిపోవటం. రెండవది అమెరికాలోనే వుండిపోవటం" అన్నాడు.

ఎర్రకోతి తన తెల్లపళ్ళు చూపించి నవ్వుతూ అన్నది "ఆధ్యాత్మికంగాచూసినా,భౌతికంగా చూసినా రెండే ముగింపులంటారు. అక్కడో కాలు ఇక్కడో కాలు పెట్టే మూడో ముగింపుకి వెడితే, జీవితంలో సుఖం లేకపోగా, ఒక త్రిశంకు స్వర్గంగా తయారవుతుందంటారు" అన్నది.

"అబ్బ. భలే చెప్పావే! భలే భలే" అన్నది చెట్టుమీది నల్లకాకి తన పొడుగాటి ముక్కు మీద కాలి వేలు వేసుకుని హాచ్చెర్యపోతూ, కిందపడి.

"నేనింక ఆకలికి తాళలేను బాబూ" అంటున్న చిన్నమునితో పాటు అందరూ లేచి, తమ ఆత్మారాముళ్ళు పిలుస్తుండగా పర్ణశాలల వేపు నడిచారు. ✿